# MODULE -1 ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో వ్యవసాయరంగం పాత్ర

**Module - 1**

**Role of agriculture in development process in Andhra Pradesh vis-a-vis other developed states. Economy wide effects of agriculture in Andhra Pradesh through trickle down effects. Backward and forward linkages of agriculture with rest of economy.**

## ESSAY QUESTIONS & ANSWERS.

**ప్ర.1. అభివృద్ధి ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయరంగం పాత్రను వివరింపుము. అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో పోల్చండి.**

మన దేశ ప్రజలలో 70% వరకూ వ్యవసాయరంగంలో పనిచేస్తున్నారు. జాతీయాదాయంలో 50% వరకూ వ్యవసాయరంగంలో ఉత్పన్నమవుతుంది. ఈ రెండు అంశాలు మన ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ ప్రాధాన్యాన్ని తెలియచేస్తాయి.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు ఎంతో సంపన్నమైన దేశాలుగా ఉన్న మాట నిజమేకాని వ్యవసాయ ప్రాధాన్యం ఉన్న దేశాలు తప్పనిసరిగా వెనుకబడి ఉంటాయని వాటిలో తలసరి ఆదాయం తక్కువగా ఉంటుందని అనుకోకూడదు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, డెన్మార్క్ వంటి దేశాలు వ్యవసాయ ప్రాధాన్యం గల దేశాలు అయిన వాటిని అభివృద్ధి చెందిన దేశాలుగా పరిగణించవచ్చు.

మన దేశంలో వ్యవసాయంకు ప్రాధాన్యం ఉన్నదిగాని వ్యవసాయం మాత్రం అభివృద్ధి చెందలేదు. స్తబ్దంగా ఉన్నది. దీని వలన దేశంలో ఆర్థికాభివృద్ధి తగినంతగా లేకపోవటం వలన వ్యవసాయము వెనుకబడిందని చెప్పవచ్చు. అభివృద్ధి చెందుతున్న దేశాల పరిస్థితుల అవసరాలను దృష్టిలో ఉంచుకొంటే ఆ దేశాలలో అధికోత్పత్తి, అధిక సాయధ్యము ఉండే వ్యవసాయ వ్యవస్థ ఎంత అవసరమో తెలుస్తుంది..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సహజ మరియు మానవ వనరులను సంవృద్ధిగా కలిగి పోటీ తత్వా నికి కావలసిన సామాజిక ఆర్థిక పరిపుష్టలను కలిగి ఉంది. మొత్తం 1,60,20,400 హెక్టార్లు భౌగోళిక భూభాగాన్ని కల్గిన భారతదేశంలోని 8 పెద్ద రాష్ట్రాలుగా నిలచింది. భూభాగంలో 21.81% అంటే 34,93,475 హెక్టార్ల అటవీ ప్రాంతాన్ని కలిగియున్నది. ఆంధ్రప్రదేశ్ ఒకవైపు ఎతైన పర్వతాలు, మైదానాలు, మరోవైపు తీరప్రాంతం మరియు పీఠభూములతో కూడిన బహువిధ భౌతిక లక్షణాలు కల్గియున్నది.

**ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ - లక్షణాలు :**

భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ వైశాల్యము మరియు జనాభా దృష్ట్యా పెద్ద రాష్ట్రాలలో ఒకటిగా నిలచింది. దేశ భూభాగంలో 4.96% భూమిని కల్గిన 8వ పెద్ద రాష్ట్రంగా ఉన్నది. రాష్ట్రము 4.6, కోట్ల జనాభాతో దేశ జనాభాలో 4.10 శాతం కల్గి ఉండి, జనాభా దృష్ట్యా 10వ అతి పెద్ద రాష్ట్రముగాను ఉన్నది. మొత్తం భూభాగంలో 40.95% వ్యవసాయ యోగ్య భూమి, 21.81% అడవులను కల్గి ఉన్నది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ లక్షణాలను క్రింది విధంగా వివరించవచ్చు.

**1. రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి :( GSDP)** రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి మరియు భారతదేశ స్థూల దేశీయ ఉత్పత్తిలో వ్యవసాయరంగం వాటా 29.85% ఉండగా అది 2013 - 14 నాటికి 23.33% తగ్గింది. అయిన కూడా ఇప్పటికి రాష్ట్రంలో వ్యవసాయరంగం 1/5 వంతు వాటాను సమకూరుస్తుంది.

**2. తలసరి ఆదాయం:** రాష్ట్రం తలసరి ఆదాయం దేశ తలసరి ఆదాయం కన్నా 2,3 సం||లలో తప్ప మిగిలిన సంవత్సరాలలో అధికంగా నమోదు అయ్యింది. దీనిని రాష్ట్రంలో పెరుగుతున్న ప్రజల జీవన ప్రమాణానికి సూచికగా పరిగణించవచ్చు.

**3. వ్యవసాయరంగం - ఉపాధి కల్పన:** రాష్ట్రంలో అత్యధిక జనాభాకు వ్యవసాయమే ప్రధాన ఉపాధి మార్గము.. వెనుకబడిన ఆర్థిక వ్యవస్థలన్నింటిలోను సాధారణంగా వ్యవసాయరంగంలో పనిచేస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నది. 1991 సెన్సెస్ లెక్కల ప్రకారం శ్రామిక జనాభాలో 70% ప్రజలకు పని పాటలు ఉన్నట్లు తేలింది. చాలా మంది పరోక్షంగా కూడా వ్యవసాయ వస్తువుల నిలువ, రవాణా, వ్యాపారం మొదలైన కార్యకలాపాలలో పాల్గొంటున్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న వారి శాతం క్రమంగా తగ్గుతూ ఉంటే మన దేశంలో వీరి శాతం పెరుగుతున్నది.

2011 జనాభా లెక్కల ప్రకారం వ్యవసాయరంగం అటు వ్యవసాయదారులకు ఇటు వ్యవసాయకూలీలకు మొత్తం కలిపి 62.36% మందికి ఉపాధి కల్పిస్తుంది. ఇప్పటికీ దేశం మరియు రాష్ట్రాలలో 50% కన్నా ఎక్కువ మందికి వ్యవసాయమే ప్రధాన ఉపాధి మూలం..

**4. భూమిని ఉపయోగించే తీరు:** ఆంధ్రప్రదేశ్ 160.20 లక్షల హెక్టార్లు మొత్తం భూభాగంలో భారతదేశంలో ఎనిమిదవ అతి పెద్ద రాష్ట్రంగా ఉంది. రాష్ట్రంలో భూమిని ఉపయోగిస్తున్న తీరు స్వల్ప మార్పులతో చాలా కాలంగా దాదాపు యధాతథంగా - కొనసాగుతూ ఉంది.

**రాష్ట్రంలో వివిధ ఉపయోగాలకు భూమిని కేటాయించిన విధం :**

1. అడవులు - 22%
2. సాగుచేయని బీడు భూములు - 08%
3. వ్యవసాయేతర ఉపయోగాలకు భూమి వినియోగం - 12%
4. గడ్డి మైదానాలు నిష్పల భూములు - 01%
5. వివిధ రకాల చెట్ల పెంపకం - 02%
6. సాగు వ్యర్థాలు - 02%
7. ఇతర నిష్పల భూములు - 05%.
8. ప్రస్తుత వినియోగం - 07%.
9. వ్యవసాయానికి పనికి వచ్చు నికర భూమి - 41%.
10. ఒకటి కంటే ఎక్కువ పంటలు పండించే భూవిస్తీర్ణం - (సాగులో - 26%).
11. సాగుబడి నిమిత్తం ఉపయోగించే మొత్తం భూమి - 51%

రాష్ట్రం మొత్తం భూభాగంలో వ్యవసాయోగ్యమైన భూమి 41% మాత్రమే గడి మైదానాలు, సాగువ్యర్థాలు నిష్పల భూములను ఉపయోగంలోకి తీసుకురావటం ద్వారా ఈ శాతాన్ని బాగా పెంచుకునే అవకాశాలు కలవు. మొత్తం భౌగోళిక భూభాగంలో అడవులు 22% ఉన్నాయి. అడవుల విస్తీర్ణత ఇటీవల కొద్దిగా పెరుగుదల నమోదు చేసింది. 26% నికర సాగుభూమి ఒకసారి కంటే ఎక్కువగా పండించబడింది. కాబట్టి స్థూల సాగుబడి 51% అనుకోవచ్చు. రాష్ట్రంలో భూమిని ఉపయోగించు తీరులో కాలానుగుణంగా ఎలాంటి మార్పు లేకుండా యధాతథంగా కొనసాగుతుంది.

అనంతపురం జిల్లా 19 లక్షల హెక్టారులతో అత్యధిక భూభాగాన్ని కలిగి ఉంటే, కర్నూలు జిల్లా 17.66 లక్షల హెక్టార్లతో రెండవ స్థానాన్ని ఆక్రమించింది. 5.84 లక్షల హెక్టార్లతో శ్రీకాకుళం, 6.54 లక్షల హెక్టార్లతో విజయనగరం చివరి రెండు స్థానాలు పొందాయి. మొత్తం భూభాగంలో 33 శాతం అడవులు కలిగి కడప జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. నికర సాగుభూమి అనంతపురం జిల్లాలోను, తర్వాత కర్నూలు జిల్లాలో అధికంగా ఉంది.

**5. ఆహార మరియు ఆహారేతర పంటల క్రింద ఉన్న భూమి:** రాష్ట్రంలో పండే పంటలను స్థూలంగా ఆహార మరియు ఆహారేతర పంటలుగా విభజింపవచ్చు. అన్ని తృణధాన్యాలు, పప్పుదినుసులు, వంట నూనెలు మొదలైనవి ఆహార పంటల క్రిందకు వస్తే పసుపు, పత్తి, చెరకు మొదలైనది ఆహారేతర లేక వాణిజ్య పంటల క్రిందకు వస్తాయి. మొత్తం భూభాగాన్ని ఆహార, ఆహారేతర పంటల కోసం కేటాయించిన తీరును బట్టి ఆ ప్రాంతంలో వ్యవసాయం వాణిజ్యీకరణ ఏ మేరకు జరిగిందో అంచనా వేయవచ్చు. మొత్తం భూభాగంలో ఆహార, ఆహారేతర పంటలకు కేటాయించిన భూమిని, దాని శాతాన్ని వివిధ కాలాలలో ఎలా ఉంది ? అన్న అంశాన్ని క్రింది పట్టిక తెలుపుతుంది.

**ఆంధ్రప్రదేశ్ లో ఆహార మరియు ఆహారేతర పంటల విస్తీర్ణత**

| వరస సంఖ్య | సంవత్సరం | ఆహార పంటలు మొత్తంలో (లక్షల | మొత్తంలో శాతం | ఆహారేతర పంటలు (లక్షల హెక్టార్లు) | మొత్తంలో శాతం | మొత్తం విస్తీర్ణం |
|---|---|---|---|---|---|---|
| 1 | 2001-02 | 52.44 | 65.92 | 27.11 | 34.06 | 79.55 |
| 2 | 2005-06 | 52.02 | 63.10 | 30.42 | 36.90 | 82.44 |
| 3 | 2010-11 | 58.13 | 67.25 | 28.31 | 32.75 | 86.44 |
| 4 | 2013-14 | 54.92 | 67.57 | 26.36 | 32.43 | 81.28 |

(మూలం : ఆంధ్రప్రదేశ్ గణాంక సూచిక 2014, డైరెక్టరేట్ అఫ్ ఎకనామిక్స్ అండ్ -- స్టాటిస్టిక్స్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం)

పై పట్టిక ప్రకారం చాలా కాలం నుండి కూడా ఆహార పంటలకు కేటాయించిన భూమి దాదాపు 65 శాతంతో తన ప్రాధాన్యతను కొనసాగిస్తున్నదనే అభిప్రాయానికి రావచ్చు. 2013-14 సంవత్సరంలో మొత్తం 81.28 లక్షల హెక్టార్లు వ్యవసాయ భూమిలో 54.92 లక్షల హెక్టార్లు అంటే 67.57 శాతం భూమిని ఆహార పంటల ఉత్పత్తికి కేటాయించడం జరిగింది.

2013-2014 తాత్కాలిక అంచనాల ప్రకారం రాష్ట్రంలో 10,618 వేల టన్నుల తృణధాన్యాలు, చిరుధాన్యాలను మరియు 1,080 వేల టన్నుల పప్పుధాన్యాలు కలుపుకుని మొత్తం 11,698 ఆహార పంటల ఉత్పత్తిని సాధించడం జరిగింది. రాష్ట్ర వివిధ ప్రాంతాల నుండి 2,242 వేల టన్నుల నూనె గింజల ఉత్పత్తిని సాధించడం జరిగింది.

**6. ప్రధాన పంటల ఉత్పాదకత :** సగటుగా ఒక హెక్టారు భూమిలో పండిన పంటను ఉత్పాదకత అంటారు. ఇది వ్యవసాయ సామర్థ్యాన్ని సూచిస్తుంది. 2004 - 14 దశాబ్ద కాలంలో అనేక పంటల క్రింది భూమి స్థిరంగా నున్న, నూనెగింజల క్రింది విస్తీర్ణం, దిగుబడులు చాలా తగ్గాయి. వివిధ రాష్ట్రాలలో వివిధ పంట దిగుబడుల మధ్య 2011-12 లోని వ్యత్యాసాలు క్రింది పట్టికలో చూపబడ్డాయి

**వివిధ రాష్ట్రాల్లో వివిధ పంటల దిగుబడి వ్యత్యాసాలు 2011-2012**

| పంట | ఆంధ్రప్రదేశ్ | అత్యధికం | వ్యత్యాస శాతం |
|---|---|---|---|

| | | | |
|---|---|---|---|
| వరి | 3118 | 3918 (తమిళనాడు) | 20.0 |
| జొన్న | 1887 | 2011 (మధ్య ప్రదేశ్) | 6.6 |
| సజ్జ | 1704 | 2452 (తమిళనాడు) | 43.9 |
| మొక్క జొన్న | 7012 | 7012 (ఆంధ్రప్రదేశ్) | - |
| కందులు | 402 | 1693 (కేరళ) | 321.0 |
| శనగలు | 1142 | 1295 (బీహారు) | 13.4 |
| వేరుశనగలు | 640 | 2751 (తమిళనాడు) | 329.8 |
| ప్రొద్దు తిరుగుడు | 713 | 1857 (పంజాబ్) | 160.4 |
| సోయాబీన్ | 1615 | 2000 (కేరళ) | 23.8 |
| ఆముదము | 381 | 1988 (గుజరాత్) | 421.7 |
| చెరకు | 82000 | 102837 (తమిళనాడు) | 25.4 |
| ప్రత్తి | 386 | 703 (హర్యానా) | 82.1 |
| పొగాకు | 1805 | 3069 (ఉత్తరప్రదేశ్ | 70.0 |

(మూలం : Agriculture Action plan of AP 2015-16)

పట్టిక వివరాలను పరిశీలిస్తే ఆముదం, వేరుశనగ, శనగలు వంటి ధాన్యాల దిగుబడిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చాలా వెనుకబడి ఉన్నదని చెప్పవచ్చు. పంటలక్రింది విస్తీర్ణం తగ్గి ఉత్పత్తి తగ్గడానికి దిగుబడి క్షీణత ముఖ్యకారణమైన వ్యవసాయరంగ తిరోగమనానికి అనేక ఇతర కారణాలున్నాయి. ఆంధ్రప్రదేశ్ రైతులు 10 నుంచి 20 సంవత్సరాల క్రింద కనుగొన్న వరి, వేరుశనగ, పప్పుధాన్యాల విత్తనాలనే ఉపయోగించడం వల్ల దిగుబడి బాగా తగ్గిందని నిపుణుల అంచనా. నూతన, అధిక దిగుబడి వంగడాలను కనుగొనుటలో రాష్ట్ర పరిశోధన, అభివృద్ధి విభాగం విఫలమయిందని చెప్పవచ్చు. అంటే విత్తన సామర్థ్యం పెంచే ప్రయత్నాలు ఫలించలేదు.

**7. అంతర్జాతీయ ప్రాముఖ్యం :** మన దేశాన్ని వ్యవసాయకదేశంగా పరిగణిస్తున్నారు. వ్యవసాయరంగం నుంచే దాదాపు 50% నుంచి 60% వరకు ఆదాయం సమకూరుతున్నది. అంతర్జాతీయంగా ఆంధ్రరాష్ట్ర వ్యవసాయంలో ఉద్యానవనశాఖ, మత్స్య పరిశ్రమ 25% మరియు 13% ఉత్పత్తులు ఎగుమతులు అవుతున్నాయి.

**8. నీటి పారుదల :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గోదావరి, కృష్ణ, తుంగభద్ర, పెన్నా మరియు వంశధార వంటి ముఖ్యమైన నదులను ప్రసాధింపబడింది. రాష్ట్రంలో అన్ని రకాల ప్రవాహాలు, నదులు, వంకలు కలిపి ఉన్న మొత్తం నీటి పరిమాణం 2,746TMC లు. కాని ఇప్పటి వరకు ఉపయోగించుకుంటున్న నీరు కేవలం 1,753 TMCలు. నదులే కాకుండా రాష్ట్రంలో ఇతర కృత్రిమ సరస్సులు, రిజర్వాయర్లు కూడా త్రాగునీటి, సాగునీటి అవసరాలు తీరుస్తున్నాయి.

స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వం నీటిపారుదల రంగానికి అత్యంత ప్రాధాన్యత కలిగించడం వల్ల వ్యవసాయ విప్లవానికి అది కీలక నిర్ణాయక శక్తిగా పనిచేసింది. రాష్ట్రంలో అప్పటికే ఉన్న మధ్యతరహా, చిన్న నీటి పారుదల పథకాలతో పాటు బృహత్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం వల్ల 134 లక్షల ఎకరాల భూమి సాగునీటి అవసరాలను తీర్చగలుగుతున్నాము.

2013-14 సంవత్సరానికి మొత్తం వ్యవసాయ యోగ్యమైన భూమిలో నీటిపారుదల కలిగిన నికర భూమి 46శాతం. 65.61 లక్షల సాగుభూమిలో 30.14 లక్షల హెక్టార్లు నీటి పారుదలను కలిగి ఉన్నాయి. నీటి పారుదల కలిగిన స్థూల సాగుభూమి 40.96 లక్షల హెక్టార్లు. అంటే 10.82 లక్షల హెక్టార్లు భూమి, సంవత్సరంలో ఒకసారి కన్నా ఎక్కువ సార్లు నీటి పారుదల ఉపయోగించుకుందని అర్థం. నీటి పారుదల కలిగిన నికర సాగుభూమిలో 48 శాతం కాలువలు, చెరువుల ద్వారా 9 శాతం మరియు అన్ని రకాల బావుల ద్వారా 40 శాతం భూమి నీటి పారుదలను పొందినది. ,

9. ఇతర అంశాలు:

(a) రాష్ట్రంలో సగటు భూకమతము 1.6 హెక్టార్లు. మొత్తం రైతుల సంఖ్యలో ఉపాంత రైతుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. పెద్ద రైతుల విషయంలో సగటు కమత పరిమాణం ఎక్కువగా ఉంది.

(b) 2010 నాటికి రాష్ట్రంలో సంస్థాగత పరపతి మూలాలు 61 శాతం వ్యవసాయ పరపతి అవసరాలు తీరుస్తుంటే, సంస్థాగతం కాని మూలాలు 38 శాతం పరపతిని అందిస్తున్నాయి.

(c)సంస్థాగత పరపతిలో 70 శాతం వాణిజ్య బ్యాంకులు, 20 శాతం సహకార బ్యాంకులు మరియు 11 శాతం ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు పరపతిని అందిస్తున్నాయి.

(d) 2011 నాటికి రాష్ట్రం మొత్తం మీద 8,685 కిసాన్ క్రెడిట్ కారులు దేశం మొత్తంలో 12 శాతం కార్డులు రైతులకు పంపిణీ చేయడం జరిగింది..

(e) వ్యవసాయ మార్కెటింగ్ లోని లోపాలను సరిచేయడానికి "రైతు పథకం", DAATT సెంటర్లు, కంప్యూటరీకరణ, సహకార మార్కెటింగ్ మొదలైన చర్యలు చేపట్టడం జరిగింది. -

(f) పండ్లు, కూరగాయల తోటల పెంపకంలో రాష్ట్రం మంచి స్థానంలో ఉంది.

(g) రాష్ట్రం సముద్ర ఉత్పత్తులైన చేపలు, రొయ్యలు మొదలైన వాటి ఉత ద్వారా 3000 కోట్ల రూపాయలు అంటే భారతదేశం మొత్తం సముద్ర ఉత్పత్తి విలువలో - శాతం ఆర్జించి పెడుతున్నది.

(h) పట్టు పరిశ్రమలోను, పట్టు ఉత్పత్తిలోను రాష్ట్రం దేశంలోనే రెండవ స్థానంలో ఉంది.

ప్ర. 2. ఆంధ్రరాష్ట్రం వ్యవసాయరంగం ప్రధాన లక్షణాలు వివరింపుము? ,

ఆంధ్రరాష్ట్రంలో వ్యవసాయరంగానికున్న కొన్ని ప్రత్యేక లక్షణాలను ఈ క్రింద తెల్పబడినవి. -

1. వ్యవసాయం - ప్రకృతి పై ఆధారపడి ఉండటం : వ్యవసాయం ఎక్కువగా ప్రకృతి మీద ఆధారపడుతుంది. వ్యవసాయ కార్యకలాపాలు ఋతుబద్ధంగా జరగవలసి ఉంటుంది. సకాలంలో వర్షాలు లేకపోయినట్లయితే, వ్యవసాయ కార్యకలాపాలు కుంటుపడతాయి. నీటి పారుదల వసతులు తక్కువగా ఉండటం వల్ల వ్యవసాయం మనదేశంలో వర్షాలపై ఆధారపడవలసి వస్తున్నది. మన రాష్ట్రంలో జిల్లాలను పరిశీలిస్తే, 4. 38 లక్షల హెక్టార్ల నీటి పారుదల గల సాగుభూమితో అంటే మొత్తం జిల్లా భూభాగంలో 14.5 శాతంతో గుంటూరు జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. 3.83 లక్షల హెక్టార్ల నీటిపారుదల సాగుభూమితో పశ్చిమ గోదావరి రెండవ స్థానంలో కొనసాగుతుంది. 2013-14 సంవత్సరానికి విజయనగరం మరియు అనంతపురంలు, రాష్ట్రం మొత్తం మీద అతి తక్కువ నీటి పారుదల భూమిని కలిగి ఉన్నాయి.

2. ఉత్పాదకత స్థాయి : సగటుగా ఒక హెక్టారు భూమిలో పండిన పంటను ఉత్పాదకత అంటారు. ఇది వ్యవసాయ సామర్థ్యాన్ని సూచిస్తుంది. ప్రధాన పంటల ఉత్పాదకత 2010-11 మరియు 2013-14 సంవత్సరాలలో మిశ్రమ సరళిని కలిగి ఉన్నట్లు పట్టిక స్పష్టం చేస్తున్నది. వరి, జొన్న, కంది మరియు పొగాకు ఉత్పాదకతలు ఆ

సంవత్సరాల మధ్యకాలంలో పెరుగుదలను నమోదు చేశాయి. కాని గోధుమ, మొక్కజొన్న వంటి పంటలలో ఉత్పాదకత తగ్గింది. ఏపంట ఉత్పాదకత అయినా ప్రధానంగా వాతావరణం మరియు ఇతర నిర్ణయాత్మక అంశాలపై ఆధారపడి ఉంటుంది.

**3. చిన్నకమతాలు అధిక సంఖ్యలో ఉండుట:** మన వ్యవసాయ కమతాల విస్తీర్ణం చాలా తక్కువగా నున్నది. కమతాల విస్తీర్ణం తక్కువగా నుండుటయేగాక కమతం అంతా ఒకే ప్రదేశంలో ఏక ఖండంగా గాకుండా చిన్న చిన్న ముక్కలుగా విడిపోయి అనేక చోట్ల ఉండును.

**4. ఋతు సంబంధ నిరుద్యోగిత మరియు ప్రచ్ఛన్న నిరుద్యోగిత అధికము:** కృత్రిమ నీటి పారుదల సౌకర్యాల కొరత కాలము మాత్రమే కార్మికులకు ఉపాధి లభించును. అంతేగాక మన వ్యవసాయరంగంలో అవసరమైన దానికంటే ఎక్కువ మంది ప్రజలు ఆధారపడి ఉన్నందున ప్రచ్ఛన్న నిరుద్యోగము ఎక్కువగానున్నది. ఆంధ్రప్రదేశ్, బీహార్ మరియు తమిళనాడు వ్యవసాయ ఉద్యోగితలు 50 శాతం కన్న తక్కువగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్నది.

**5. భిన్న ప్రకృతులు :** పంటలలో వైవిధ్యం ఉండుటయేగాక, వ్యవసాయంలో ఇతర కారణాల వల్ల కూడా వైవిధ్యాలు కనిపిస్తున్నాయి. వివిధ ప్రాంతాలలో భేదాలు ఉన్నాయి. భూమి యాజమాన్యంలో రకాలు వ్యవసాయ పద్ధతులలో తేడాలు, పంట మార్పిడిలో భేదాలు ఉన్నాయి.

**6. భూమి యాజమాన్య పంపిణీలో అసమానతలు ఎక్కువ :** ఆంధ్రరాష్ట్రంలో భూయాజమాన్య పంపిణీలో అసమానతలు అధికంగా నున్నవి. గ్రామీణ కుటుంబాలకు ఎకరానికి కన్నా తక్కువగాను లేదా కొంచెం ఎక్కువగా భూమి ఉంది. అందువల్ల వ్యవస్థాపూర్వకమైన మార్పులు త్వరితంగా అమలు జరిపితే వ్యవసాయ ఉత్పత్తులు అధికమయ్యే అవకాశముంటుంది. ముందంజ వెనుకంజ

**ప్ర. 3. వ్యవసాయంలో ముందుస్థు, వెనుకస్థు అనుబంధాలు అనగానేమి?**

అభివృద్ధిని సాధించాలంటే రెండు ప్రశ్నలు తలెత్తుతాయి. మొదటిది ఆశించిన అభివృద్ధి జరగాలంటే ఏ రంగంలో పెట్టుబడులు జరగాలి ? రెండవది ఏ వస్తువు ఉత్పత్తికి అభివృద్ధి ప్రోత్సాహమిస్తుందనే ? ప్రశ్నలు ఉత్పన్నం అవుతాయి. ఈ నేపథ్యంలో మనం ముందు, వెనుక అనుబంధాలను గూర్చి తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.

**ముందు అనుబంధాలు :** ఈ రకం ప్రాజెక్టులలో పెట్టుబడులు పెట్టటం వలన వాటి ఉత్పత్తిని ఉత్పాదకాలుగా ఉపయోగించే ఇతర పరిశ్రమలకు ప్రోత్సాహమిచ్చే వాటిలో కూడా పెట్టుబడులు పెట్టడానికి ప్రోత్సాహం లభిస్తుంది.

వెనుక అనుబంధాలు : ఈ రకం ప్రాజెక్టులలో పెట్టుబడులు పెట్టటం వలన పరిశ్రమలకు ముడిపదార్థాలుగా ఉపయోగపడే వస్తువులను ఉత్పత్తి చేసి పరిశ్రమలలో పెట్టుబడులు పెట్టడానికి ప్రోత్సాహం లభిస్తుంది. కొన్ని Projectsలకు వెనుక అనుబంధాలు ఉంటాయి. మరికొన్ని ప్రాజెక్టులకు ముందు అనుబంధాలు ఎక్కువగా ఉండవచ్చు. మరికొన్నిప్రాజెక్టులలో ఈ రెండు రకాల అనుబంధాలు కూడా ఉండి ఉండవచ్చు. కాబట్టి పెట్టుబడులు పెట్టే ఉద్యమదారులు పెట్టుబడులు కేటాయించేటప్పుడు అనుబంధాలు అధికంగా ఉండే పరిశ్రమలనుగాను లేదా ప్రాజెక్టులనుగాని ఎంచుకోవాలి. భారతదేశం వంటి వెనుకబడిన దేశాలు ఇనుము, ఉక్కు . పరిశ్రమలకు ముందు, వెనుక అనుబంధాలు అధికంగా ఉన్నందున ఆ పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యం ఇస్తున్నాయని హర్షమన్ అన్నారు

వెనుకబడిన దేశాల ఆర్థిక వ్యవస్థలు ఎక్కువగా వ్యవసాయం మీద ఆధారపడుతుంది. వ్యవసాయ రంగం ఉపయోగించు ఉత్పత్తి పద్ధతులు చాలా పురాతన కాలానికి చెందినవి. ఈ రంగానికి ఇతర గృహ పరిశ్రమలకు వెనుక అనుబంధాలు ఉండవు. ఈ వ్యవసాయరంగపు ఉత్పత్తులు ఎక్కువగా భాగం వినియోగానికి, ఎగుమతులకు వినియోగించటం కారణంగా ముందు అనుబంధాలు ఎక్కువగా వుండవు. కాబట్టి వెనుక బడిన దేశాలు పారిశ్రామికీకరణ అనుసరిస్తే ముందు - వెనుక అనుబంధాలు ఏర్పడతాయని హర్మన్ వివరించాడు.

వ్యవసాయరంగంపై పారిశ్రామిక రంగం ఏ విధంగా ఆధారపడుతుంది. వ్యవసాయం ప్రజలకు అవసరమైన ఆహార పదార్థాలను అందిస్తుంది. పారిశ్రామికరంగం ప్రజలు కోరే ఇతర వస్తువులు అయిన వస్త్రం, గృహం, విద్యుత్, పుస్తకాలు మొ|| రవాణా సాధనాలను మొదలైన వాటిని అందిస్తుంది. కాబట్టి వ్యవసాయం, పారిశ్రామికరంగాలు ఒక సంఘంలో ఉండి తీరవలసిందే. రెండు సక్రమంగా వృద్ధి చెందాలి. వ్యవసాయరంగం వృద్ధి సాధించకుండా పారిశ్రామికాభివృద్ధి సాధించలేము. అలాగే పారిశ్రామికాభివృద్ధి లేకుండా వ్యవసాయరంగం వృద్ధిని సాధించలేము.

పారిశ్రామిక రంగానికి ముందస్తు - వెనుకబడి అనుబంధ పరిశ్రమలు : వివిధ పరిశ్రమలకు అవసరమగు ముడిపదార్థాలను వ్యవసాయరంగం పరిశ్రమలకు అందిస్తాయి.

**ప్ర. 4. వ్యవసాయరంగంకు వెనుక అనుబంధాలను వివరింపుము.**

మంచి నాణ్యత కల్గిన విత్తనాలు వ్యవసాయరంగానికి అత్యవసరమైన ఉత్పాదితాలు. అధిక దిగుబడిని ఇచ్చే చీడ పీడలను తట్టుకొనగలిగే స్థానిక పరిస్థితులకు అనువైన మేలురకమైన విత్తనాలను రూపొందించడానికి పరిశోధనలు ఎప్పుడు జరుగుతుంటాయి. పరిశోధకులకు అత్యాధునిక పరికరాలు. శీతలీకరణ ఇంకా ఎన్నో సదుపాయాలు కల్గిన ప్రయోగశాలలు కావాలి. దీనిని బట్టి వ్యవసాయ రంగం పారిశ్రామికరంగంపై ఆధారపడి ఉంటుంది.

**1. రసాయనిక ఎరువులను అందించటం:** భారతదేశంలో రైతులు సాంప్రదాయకంగా మొక్కలు మరియు పశువుల నుండి వచ్చిన వ్యర్థాలను భూసారంను పెంచడానికి ఎరువులుగా వాడుతున్నారు. వీటిలో కలిపే పదార్థాలు అవి వ్యవసాయ కార్యకలాపాల నుండి లభించేవే. దీనికి ప్రత్యామ్నాయంగా రసాయన ఎరువులు కనుగొనబడ్డాయి. ఈ రసాయనిక ఎరువులు మొక్కల పెరుగుదలకు అవసరమైన పోషకాలను అందిస్తాయి. వీటి వినియోగం వ్యవసాయరంగంలో గణనీయంగా పెరగటం వలన వ్యవసాయ ఉత్పాదకత పెరిగింది. ఎరువులు ఉత్పత్తి చేయు బాధ్యత కెమికల్ పరిశ్రమలు తీసుకున్నాయి.

**2. నీటి పారుదలకు అవసరమైన పరికరాలను పారిశ్రామికరంగం అందిస్తుంది:** త్రాగునీరు అందకపోతే మొక్కలు పెరగవు. మనదేశంలో ప్రధాన నీటి వనరు వర్షపాతం. సుమారు 70% సాగుబడిలో ఉన్న భూమి ఋతుపవనాలు వలన కలిగే వర్షాధారమైన భూమి. అయితే వర్షాధారం రెండు కారణాల వలన నమ్మదగినది కాదు. మొదటిది వర్షపాత పరిమాణం. వానలు ప్రకృతిచే నిర్మింపబడతాయే తప్ప మానవుని కృషి వలన కాదు. కొన్ని సందర్భాలలో, వర్షపాతం ఉండదు. మరికొన్ని సందర్భాలలో చాలా తక్కువగా ఉంటుంది. దీని వలన వ్యవసాయ ఉత్పాదకతలో గణనీయమైన తగ్గుదల కన్పిస్తుంది. మరోవైపు అధిక వర్షపాతం పంటలపై దుష్ప్రభావాన్ని కల్గిస్తాయి. రెండవ కారణం వర్షపాతం నమోదయ్యే కాలం. ఒకొక్కసారి పంటలకు అవసరమైన కాలంలో వర్షాలు కురవవు. సరైన కాలంలో వర్షాలు లేకపోతే పంటలు నాశనం అవుతాయి. కావున దేశంలో నీటి పారుదల సౌకర్యాలను గణనీయంగా విస్తరించాలి. నీటి పారుదల సౌకర్యాల కల్పనకు విరివిగా బావులు, చెరువులు, కాలువలు, డ్యాము, రిజర్వాయర్లు, గొట్టపు బావులు, చేతి పంపులు

మరియు పంపు సెట్లను ఏర్పాటు చేయాలి. వీటి నిర్మాణానికి ఇటుకలు, సిమెంట్, ఇనుము మొ|| అవసరం అవుతాయి. ఇవి ఎక్కడ నుండి మనం పొందవచ్చు ? ఇవన్నీ కూడా పారిశ్రామికరంగంలో ఉత్పత్తి చేయబడతాయి. పంపుసెట్లు వంటి యంత్రాలు కూడా పరిశ్రమలలోనే ఉత్పత్తి అవుతాయి. పారిశ్రామికరంగం - విద్యుత్ను కూడా ఉత్పత్తి చేస్తుంది. దీనిని యంత్రాలు ఆడించడానికి వాడి. వ్యవసాయ రంగానికి అవసరమైన పనిముట్లను తయారుచేస్తారు.

**3. పురుగు మందులను పారిశ్రామికరంగం తయారు చేస్తుంది:** క్రిమికీటకాల వలన మరియు ఇతర చీడల వలన వ్యవసాయ ఉత్పత్తిలో 5-10% నాశనం అవుతున్నది. మొక్కలను ఈ క్రిమికీటకాల నుండి, చీడల నుండి రక్షించడానికి పురుగు మందులు ఎంతో అవసరం. మానవునికి, మొక్కలకు హాని కల్పించని పురుగుమందుల ఆవశ్యకత మన దేశంలో ఎంతో ఉన్నది. వీటిని పారిశ్రామిక రంగం రూపొందించవలసి యున్నది. పురుగు మందులను అందించటం వ్యవసాయరంగానికి పారిశ్రామికరంగం ఇచ్చే గొప్ప బహుమతిగా మనం పేర్కొనవచ్చు. దీని వలన వ్యవసాయక ఉత్పాదకత గణనీయంగా పెరిగినది.

**4. వ్యవసాయరంగం ఆధునిక పరికరాలను తయారుచేస్తుంది:** భారతదేశంలో రైతులు సాంప్రదాయక పనిముట్లయిన నాగళ్ళు, చేతి పనిముట్లు, ఎద్దులు, ఎద్దుల బళ్ళు వంటి వాటిని వ్యవసాయరంగంలో ఉపయోగించి ఉత్పత్తులు చేస్తున్నారు. వీటి వల్ల వ్యవసాయరంగంలో ఉత్పాదకతలు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం పారిశ్రామిక రంగం వీటికి ప్రత్యామ్నాయములైన ఆధునిక పనిముట్లు తయారు చేస్తుంది. ట్రాక్టర్లు వంటి ఆధునిక యంత్రాలు వ్యవసాయరంగంలో మానవ శక్తి వినియోగాన్ని గణనీయంగా తగ్గించాయి. మరోవైపు వ్యవసాయ ఉత్పాదకతలు కూడా గణనీయంగా వృద్ధిచెందాయి.

**5. వ్యవసాయ మార్కెట్ గిడ్డంగులకు అవసరమైన వనరులను ఏర్పాటు చేస్తాయి:** పక్కారోడ్ల నిర్మాణానికి అవసరమైన పరిజ్ఞానాన్ని, యంత్రాలను, మెటీరియలను మకో అందించేది పారిశ్రామికరంగం. మన్నికగల రోడ్ల వలన రైతులు తమ ఉత్పత్తులను నా సులభంగా, మార్కెట్ ప్రాంతానికి సకాలంలో రవాణా చేయడానికి అవసరం. రైతులు తమ వస్తువులకు తగు మార్కెట్ ధర లభించేవరకు దాచుకోవడానికి కావలసిన గిడ్డంగుల - నిర్మాణానికి అవసరమైన వస్తువులన్నింటిని పారిశ్రామికరంగం ఉత్పత్తి చేస్తుంది. గిడ్డంగి సదుపాయాలు లేకపోతే సరుకు పాడవుతుందనే భయంతో రైతులు మార్కెట్లో అమలులో ఉన్న ధర వద్దనే అమ్ముకోవలసిన అవసరం ఉంది. అయితే తగు గిడ్డంగి సదుపాయాలు ఉన్నప్పుడు ఈ అవసరం ఉండదు. కాబట్టి గిడ్డంగులు రైతులకు మంచి ధర వచ్చేవరకు దోహదపడతాయి.

**6. వ్యవసాయరంగంలో నిమగ్నమయిన వారికి ఉత్పాదక వస్తువులు పారిశ్రామిక రంగం ఉత్పత్తి చేస్తుంది:** ప్రజలకు ఆహార పదార్థాలేకాక, ఇతర వస్తువులైన వస్త్రాలు, ఇళ్ళు, రవాణా సాధనాలు, విద్యుచ్ఛక్తి, T.V, ఫ్రిజ్, వాషింగ్ మిషన్ మొదలగు పారిశ్రామిక వస్తువులు కూడా అవసరం. వీటినన్నింటినీ పారిశ్రామికరంగమే ఉత్పత్తి చేస్తుంది. వ్యవసాయ రంగంలో పనిచేసే వారికి కూడా అవి అవసరమే. వీరికి ఈ వస్తువులను పారిశ్రామికరంగం అందించి వారి అవసరాలను తీరుస్తుంది.

**7. వ్యవసాయరంగానికి నిధులు కల్పిస్తుంది:** వ్యవసాయరంగంలో పనిచేసేవారితో పోలిస్తే పారిశ్రామికరంగంలో పనిచేయు వారి పొదుపు రేటు ఎక్కువగా ఉంటుంది. వీరు పొదుపులను Bankలు ఇతర ద్రవ్య సంస్థలలో దాచుకుంటారు. ప్రస్తుతం బ్యాంకులు అత్యధిక శాతం గ్రామీణ ప్రాంతాలలో తమ శాఖలను కల్గియున్నాయి. ఇవి

ప్రాధాన్యత రంగంగా వ్యవసాయానికి అధిక ఋణాలను మంజూరు చేస్తాయి. వ్యవసాయరంగం వ్యవసాయ రంగం తక్కువ పొదుపు రేటు కల్గి వుంటుంది. కాబట్టి నిధుల అవసరం ఎక్కువ ఉంటుంది. పారిశ్రామిక రంగం నుండి సేకరించిన పొదుపులను వ్యవసాయ ఋణాలుగా గ్రామీణ బ్యాంకులు అందిస్తుంది.

ప్ర. 5. వ్యవసాయరంగంకు ముందు అనుబంధాలను వివరింపుము.

1. పారిశ్రామికరంగం వ్యవసాయరంగం నుండి ముడి పదార్థాలను పొందుతుంది: వివిధ పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాలను వ్యవసాయరంగం అందిస్తుంది.

| వరస సంఖ్య | పరిశ్రమలు | ముడిపదార్థాలు |
|---|---|---|
| 1 | వస్త్ర పరిశ్రమ | ముడిపత్తి |
| 2 | నూనె పరిశ్రమ | నూనె గింజలు, కొబ్బరి |
| 3 | పంచదార | చెరకు |
| 4 | జౌళి ఉత్పత్తులు | జౌళి |
| 5 | టీ | తేయాకు |
| 6 | కాఫీ | కాఫీ గింజలు |
| 7 | టైర్లు & ట్యూబులు | నేచురల్ రబ్బరు |

2. వ్యవసాయరంగంలో ఆధారపడిన జనాభా పారిశ్రామిక వస్తు డిమాండ్ చేస్తారు: మానవాళికి ఆహారం ప్రాథమిక అవసరం. ఈ అవసరం తీరిన తరువాత మనం ఇతర వస్తువులు అయిన వస్త్రాలు, బూట్లు, ఇళ్ళు, సైకిళ్ళు, ట్రాక్టర్లు, T.V, Freez వంటి వాటిని కొనుగోలు చేయుటకు ఆశిస్తాము. వీటన్నింటిని పారిశ్రామికరంగం అందిస్తుంది. భారతదేశంలో దాదాపు 2/3 వంతు జనాభా దాదాపు 60 కోట్ల మంది ప్రజలు వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధ వృత్తులలో నిమగ్నమైనారు. వీరికి ఆహారేతర వస్తువుల అవసరం కూడా ఉంటుంది. వీరికి వస్త్రాలు, ఇళ్ళు, బూట్లు, ఫర్నీచరు, విద్యుత్ వాహనాలు మొదలైనవి కూడా కావలసి ఉంటుంది. వీటన్నింటిని పారిశ్రామికరంగం అందిస్తుంది. దీనిని బట్టి వ్యవసాయరంగం పై పారిశ్రామికరంగం ఎంతగా ఆధారపడి ఉందో ఊహించవచ్చు. వ్యవసాయరంగంలోని వారికి ఆదాయాలు తక్కువగా ఉన్నట్లుయితే వారి పారిశ్రామిక వస్తువుల Demand కూడా తక్కువగా ఉంటుంది. కాబట్టి పారిశ్రామికాభివృద్ధి వ్యవసాయరంగాభివృద్ధిపై ఆధారపడి ఉంటుంది.

3. పారిశ్రామికరంగానికి అవసరమైన శ్రామికులను వ్యవసాయరంగం అందిస్తుంది: ఒక అల్పాభివృద్ధి చెందిన దేశం. ప్రాథమికంగా వ్యవసాయక దేశం ఆర్థికాభివృద్ధి జరిగే కొలది వ్యవసాయరంగంలో శ్రామికుల తులనాత్మక అవసరం తగ్గుతుంది. దీనికి ముఖ్యంగా రెండు కారణాలు మొదటిగా ఆదాయం పెరిగిన కొలది ఆహార పదార్థాల డిమాండ్ పెరుగుతుంది. మానవుడు ఆహారాన్ని తక్కువ పరిమాణంలో వినియోగిస్తాడు. ఇతడు ముఖ్యంగా నాణ్యమైన ఆహారాన్ని కోరుకుంటాడు కాబట్టి, ఆహార పదార్థాల డిమాండ్ మందగమన రేటులో పెరుగుతుంది. రెండవ కారణం, మెరుగైన పరిజ్ఞానం, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, త్రాగునీటి పారుదల వసతులు, మొదలగు సౌకర్యాల వలన వ్యవసాయరంగంలో హెక్టారు సగటు ఉత్పాదకత , పెరుగుతుంది. కాబట్టి నియమిత భూ పరిమాణంలో

అదే మొత్తంలో ఉత్పత్తి చేయడానికి గతంలో కన్నా, ఎక్కువ శ్రామికులు అవసరం అవుతారు. ఒక నియమిత భూ పరిమాణంలో 10 మంది శ్రామికులు నాగలి వంటి పురాతన ఉత్పత్తుల సహాయంతో పనిచేస్తున్నారని భావిద్దాం ఇప్పుడు వీరికి నాగలి వంటి పురాతన ఉత్పత్తి పద్ధతుల సహాయంతో పనిచేస్తున్నారని బావిద్దాం. ఇప్పుడు వీరికి నాగళ్ళ స్థానంలో ట్రాక్టర్లు వంటి ఆధునిక యంత్రాలను ఇచ్చారనుకుందాం. ఇప్పుడు గతంలో వాడిన 10 మందికి బదులు నలుగురు లేదా ఐదుగురు శ్రామికులు అదే భూమిపై సరిపోతారు. కావున మిగిలిన శ్రామికులు, మిగులు శ్రామికులు అవుతారు.

4. పారిశ్రామికరంగంలో నిమగ్నమైన వారికి వ్యవసాయరంగం ఆహార పదార్థాలను అందిస్తుంది: వ్యవసాయ రంగం మానవునికి ప్రాథమిక అవసరం అయిన ఆహారాన్ని అందిస్తుంది. ఇవి కాయ ధాన్యాలు, పప్పు ధాన్యాలు, కూరగాయలు, పండ్లు, సుగంధ ద్రవ్యాలు మరియు పానియాలు అందిస్తుంది. పారిశ్రామికరంగం సేవల రంగంలో పనిచేస్తున్న వారందరికీ ఆహార డిమాండ్ ను వ్యవసాయరంగం తీరుస్తుంది.

పారిశ్రామికరంగంలో నిమగ్నమైన వారు. వారు ప్రత్యక్షంగా వ్యవసాయరంగంపై ఆధారపడి ఉంటారు. ఆహార పదార్థాల లభ్యతలోని ఇబ్బందులు క్రొత్త పారిశ్రామిక యూనిట్ల స్థాపనపై ప్రభావం చూపుతాయి. ఆహార లభ్యతలోని లోటును శ్రామికుడు గమనించినట్లయితే అతడు' పారిశ్రామిక రంగానికి బదిలీ. కావడానికి శ్రద్ధ చూపడు. పారిశ్రామిక ప్రాంతాలలో సక్రమమైన ఆహార పదార్థాల లభ్యత పారిశ్రామికాభివృద్ధికి ప్రాథమిక నిబంధన.

5. ప్రాథమికరంగానికి వ్యవసాయరంగం నిధుల మార్గం: గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు, వారి పొదుపులను బ్యాంకులలోను, ఇతర ద్రవ్య సంస్థలలోను జమచేసారు. కొన్ని పరిమితుల వలన వారి పొదుపులను వ్యవసాయరంగంలో పెట్టుబడులు చేయడానికి శ్రద్ధ చూపరు. దీనివల్ల ఈ గ్రామీణ పొదుపులు బ్యాంకుల ద్వారా పట్టణ ప్రాంతాలలోను, పరిశ్రమలకు పెట్టుబడులుగా మారుతాయి. వ్యవసాయరంగంలోని అధిక ఆదాయం అధిక పొదుపులకు పారిశ్రామికరంగంలో అధిక పెట్టుబడులకు దారితీస్తాయి. ఈ కారణంగా పారిశ్రామికరంగానికి వనరుల లభ్యత పెరుగుతుంది. దీనిని బట్టి కూడా పారిశ్రామికాభివృద్ధి వ్యవసాయకవృద్ధితో ప్రత్యక్ష సంబంధం ఉన్నదని చెప్పవచ్చు.

ప్ర. 6. ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న సమస్యలను తెలుపుము.

స్వాతంత్ర్యానంతరం మన వ్యవసాయరంగం బాగా అభివృద్ధిని సాధించినప్పటికీ ఇంకా సాధించవలసినది ఎంతో ఉన్నది. మన వ్యవసాయాభివృద్ధిలో ఈ క్రింది లోపాలున్నవి.

1. మందకొడిగా నున్న వ్యవసాయాభివృద్ధి: మన వ్యవసాయరంగం యొక్క ఉత్పత్తి మరియు ఉత్పాదకతలో పెరుగుదల ఉన్నప్పటికీ అది తక్కువగాను, మందకొడిగాను ఉన్నది. దేశంలో పెరుగుతున్న జనాభాకు, ఆదాయాలకు మరియు ఎగుమతుల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి పెరుగుటలేదు. సేద్యయోగ్యమైన భూమి విస్తీర్ణం చైనా కంటే మన దేశానికి ఎక్కువగానున్నప్పటికీ వ్యవసాయోత్పత్తులు మన కంటే చైనాలో ఎన్నోరెట్లు అధికంగానున్నది. ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుదల రేటు మన దేశంలో 2.1 శాతం మాత్రమే కాగా శ్రీలంకలో 5.5 శాతం, పాకిస్తాన్, మలేసియా, థాయ్ లాండ్, బర్మా, ఇండోనేషియాలలో 3.5 శాతం వరకు ఉన్నది. ప్రస్తుతం మన ఆహారోత్పత్తి 20 కోట్ల టన్నుల వద్ద దాదాపు నిలకడగానున్నది. ఈ విధంగా మన వ్యవసాయరంగ ఉత్పాదక పెరుగుదల తక్కువగా మందకొడిగానున్నది. ఉదాహరణకు భారతదేశములో ఆహార ధాన్యాలు హెక్టారు, దిగుబడి సగటున 1688 కి.గ్రా, కాగా

జపాన్లో అది 6168 కి. గ్రా, దక్షిణ కొరియాలో 7191 కి.గ్రా, చైనాలో 5537 కి.గ్రా, ఇండోనేషియాలో 4228 కి. గ్రా ఉన్నది. ప్రపంచ సగటు 2958 కి.గ్రా, ఆసియా సగటు 3264 కి.గ్రా ఉన్నది. కనీసం ప్రపంచ సగటు అనగా హెక్టారుకు 2958 కి.గ్రా దిగుబడి సాధించినప్పటికీ మన దేశం సంవత్సరానికి 30 కోట్లు టన్నుల ఆహారధాన్యాలను పండించవచ్చును. మన అవసరాలకు పోను సంవత్సరానికి దాదాపు 1 కోటి 20 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను మన దేశం ఎగుమతి చేయవచ్చును.

2. వ్యవసాయరంగపు ఆధునికీకరణ సంతృప్తికరంగా లేదు: నేటి వరకు జరిగిన ఆధునికీకరణ, వ్యవస్థపనా వసతుల అభివృద్ధి మన వ్యవసాయరంగ పునాదులను పటిష్టపరచేదిగా లేదు. 70 శాతం వరకు వర్షాధార భూములు ఉన్నప్పటికీ మెట్ట సేద్యపు ఆధునికీకరణ అంతగా జరగలేదు. హరిత విప్లవ ప్రభావము సోకని ప్రాంతాలలో వ్యవసాయం ఇంకా పురాతన పద్ధతులలోనే కొనసాగుచున్నది. అభివృద్ధి చెందిన దేశాలలో పోల్చినపుడు మన వ్యవసాయ పద్ధతులు ఎంతగానో వెనుకబడి ఉన్నవి. వాటిని మెరుగు పరచుకోవలసిన అవసరం ఎంతో ఉన్నది.

3. పేదరికం - నిరుద్యోగం - ప్రచ్ఛన్న నిరుద్యోగం: మన వ్యవసాయదారులలో నిరుద్యోగం మరియు ప్రచ్ఛన్న నిరుద్యోగం అధికంగా నుండుటచే వ్యవసాయదారులలో ఎక్కువమంది ఇంకా పేదరికంతో బాధపడుచున్నారు.

4. నీటి వనరుల వినియోగ సామరణం తక్కువగానున్నది : మన దేశంలో నీటి పారుదల వసతులను కల్పించగలిగిన శక్తికి వాస్తవంగా వినియోగించుకొనుచున్న దానికి చాలా తేడా ఉన్నది. సాగుక్రింద నున్న భూమిలో 33 శాతమునకు మాత్రము నీటి పారుదల వసతులున్నవి. ఎంతో నీరు వృధా అవుతున్నది. రైతులకు అభిలషణీయమైన విధంగా నీటి వినియోగం తెలియకపోవుట, నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణ లోపములు మొ||వి దీనికి కారణములు. Water Management లో కూడా మన రైతులు అవగాహనతో వ్యవహరించుటలేదు

5. భూ సంస్కరణల అమలు సమర్థవంతంగా లేకపోవుట: భూ సంస్కరణలను ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయకపోవుటచే దున్నేవానికే భూమి అనే లక్ష్యం నెరవేరలేదు. కౌలుదారుల తొలగింపు వారిపై వత్తిడి కొనసాగుతూనే ఉన్నది. కమతాలకు గరిష్ట పరిమిత చట్టం ఆచరణలో విఫలం అయినది. సహకార వ్యవసాయం విజయవంతం కాలేదు. .సామాజిక న్యాయం ఎండమావిగానే మిగిలినది.

6. వ్యవసాయపంటల అభివృద్ధిలో అసమానతలు: వివిధ పంటల ఉత్పత్తులలో పెరుగుదల సమానంగా లేదు. కొన్ని పంటల దిగుబడుల పెరుగుదలరేటు అధికంగా నుండగా మరికొన్ని పంటల దిగుబడులరేటు తక్కువగానున్నది. ఈ విధంగా సమతూకం లోపించినది.

.

7. వ్యవసాయాభివృద్ధి ప్రాంతీయ అసమానతలు: హరిత విప్లవం ద్వారా సాధ్యమైన వ్యవసాయాభివృద్ధి పంజాబ్, హర్యానా వంటి కొన్ని ప్రాంతాలకే పరిమితము అయి ఉన్నది. అధిక శాతం భూములకు ఆధునిక వ్యవసాయ పద్ధతుల విస్తరణ జరగలేదు. ధనిక రైతులు నూతన వ్యవసాయ విధానం వలన ఎక్కువ ప్రయోజనం పొందిరి.

8. వ్యవసాయరంగంలో నికర పెట్టుబడులు తగ్గుట: హరిత విప్లవం ప్రథమదశలో వ్యవసాయరంగంలో ప్రయివేటు పెట్టుబడులు బాగా పెరిగినవి. అయితే ఇటీవలి కాలంలో తగ్గుదల గోచరించుచున్నది. మొత్తం పెట్టుబడులలో వ్యవసాయ రంగంలో ప్రయివేటు పెట్టుబడులు 6.5 శాతం మాత్రమేనని అంచనా. అంతేగాక వ్యవసాయ రంగంలో ప్రయివేటు పెట్టుబడులు కొన్ని ప్రాంతాలకే పరిమితమై ఉన్నది.

**9. వ్యవసాయ మార్కెటింగ్ విధానం లోపభూయిష్టంగా ఉండి రైతుల గిట్టుబాటు ధరలు పొందలేకపోతున్నారు:** మన వ్యవసాయరంగంలో పైన వివరించిన లోపాలను తొలగించుటకు చర్యలు తీసుకోవలెను. ఎనిమిదవ మరియు తొమ్మిదవ పంచవర్ష ప్రణాళికలలో పై లోపములను సవరించుటకు కొన్ని చర్యలు తీసుకోబడినవి మరియు తీసుకోబడుచున్నవి.

8వ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయరంగం సగటు సాలుసరి పెరుగుదల రేటు 3 నుండి 4 శాతంగా నిర్ణయించబడినది. వరి, పప్పుధాన్యములు, నూనెగింజల ఉత్పత్తిని పెంచుటకు సమర్థమైన చర్యలు తీసుకోబడతాయి. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం పోషకత్వమును సాధించుటయేగాక ఎగుమతులు చేయుటకు కూడా కృషి జరుగుచున్నది. పప్పుధాన్యాలు నూనెగింజలలో స్వయం సమృద్ధిని సాధించవలెనని లక్ష్యంగా నిర్ణయించిరి. అందుకొరకై

(A) మెట్ట వ్యవసాయంను మెరుగుపరుచుట.

(B) హరిత విప్లవమును అన్ని ప్రాంతాలకు విస్తరించునట్లు చర్యలు తీసుకొనుట.

(C) కృత్రిమ నీటిపారుదల వనతులను విస్తృత పరుచుట.

(D) సాగునీటి వినియోగ సామర్థ్యమును పెంచుటకు చర్యలు చేపట్టుట మొ॥గు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినది. ఆ విధంగా లక్ష్యాంగా నిర్ణయించుకొన్న వ్యవసాయాభివృద్ధిని సాధించుటకు ప్రభుత్వం కృషిచేయుచున్నది. వ్యవసాయం, మరియు వ్యవసాయ ఆధార కార్యక్రమాలు మరియు గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం 8వ ప్రణాళికలో రూ. 65, 411 కోట్లు అనగా మొత్తం ప్రభుత్వ పెట్టుబడిలో దాదాపు 15 శాతం ను కేటాయించబడినది.

## SHORT ANSWER QUESTIONS

**ప్ర. 1. సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ (SFDA) ఉపాంత *వ్యవసాయదారుల, వ్యవసాయకూలీల అభివృద్ధి సంస్థ (MFAL) లక్ష్యములను పేర్కొనుము.***

సన్నకారు రైతులు, ఉపాంత వ్యవసాయదారులు వ్యవసాయ కూలీలు. వీరు అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నది. పరపతి, ఇతర సదుపాయములు వీరికి సులభంగా లభించవు. అందుచేత వీరి అభివృద్ధి కొరకు ప్రత్యేక సంస్థలు నెలకొల్పబడినవి. సన్నకారు రైతులకు సహాయార్థం సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ (Small Farmers Development Agency) నెలకొల్పారు. దీనినే క్లుప్తంగా SFDA అంటారు. ఉపాంత వ్యవసాయ కూలీల సహాయార్థం ఉపాంత రైతులు - వ్యవసాయ కూలీలు అభివృద్ధి సంస్థ (Marginal Farmers and Agricultural Labourers Development Agency) నెలకొల్పారు. దీనినే క్లుప్తంగా MEAL అంటారు. 1969లో అఖిల భారత గ్రామీణ పరపతి పరిశీలనా సంఘము (All Indian Rural Credit Committee) సలహాలననుసరించి ఏర్పాటు చేశారు.

SFDA దానికి సంబంధించిన ప్రాంతములో సన్నకారు రైతుల సమస్యలను తెలుసుకొంటుంది. వీటికి పరపతి, ఎరువులు - మొదలగు వ్యవసాయ ఉత్పాదకాలు తగినంత లభ్యమయ్యేటట్లుగా చర్యలు తీసుకొంటుంది. రాష్ట్ర సహకార బ్యాంకులు సహకార ప్రాథమిక సంఘాలు, భూమి అభివృద్ధి బ్యాంకు గ్రాంట్లు నిచ్చి సన్నకారు రైతులకు పరపతినిచ్చునట్లు ప్రోత్సహిస్తుంది. నూతన వ్యవసాయ పద్ధతులను చేపటుటకు సహాయం చేస్తుంది.

MFAL సాధారణంగా ఒక హెక్టారు భూమి గల చిన్న చిన్న ఉపాంత రైతులు వ్యవసాయ కూలీల అభివృద్ధికి ఈ సంస్థ చర్యలు తీసుకొంటుంది. వీరికి చౌకగా పరపతి లభించునట్లు (Subsidised Credit) చూస్తుంది. పాడి పరిశ్రమ, కోళ్ళ పెంపకము. మత్స్య పరిశ్రమ, పందుల పెంపకము, తోటల పెంపకము మొదలగు సహాయ వృతులు చేపట్టుటకు సహాయం చేస్తుంది. ఉద్యోగ అవకాశములు పెంచుటకు చర్యలు తీసుకొంటుంది.

SFDA, MEAL సంస్థలు చేపట్టిన పథకములను, వ్యవసాయ పరోక్ష సహాయ అభివృద్ధి సంస్థ (Agricultural Refinance and Development Corporation) 100కి 100 శాతం పరోక్ష పరపతి సహాయం చేస్తున్నది. ARDC NABARD తో కలిసి చేయటం వలన ఈ విధిని ఇప్పుడు NABARD నిర్వహించుచున్నది.

SFDA, MFAL & 3) latroco Deco Dato soǧu Iwošo (Farmers Service Society) నెలకొల్పి, వాటికి వాణిజ్య బ్యాంకుల పరపతినిచ్చుచున్నవి.

గ్రామీణ ఉద్యోగ పథకములు SFDA, MFAL ఉన్న ప్రాంతాలలో ఎక్కువగా చేపట్టబడుచున్నవి.

**ప్ర. 2. ట్రికిల్ డవున్ థియరి (Trickle down effect) అనగానేమి.**

వ్యవసాయరంగాభివృద్ధి ఫలితాలు సాధారణంగా వ్యక్తుల మధ్య, సమూహాల మధ్య ట్రికిల్ డవున్ ఫలితంగా పంపిణీ చేయబడతాయని అనేక మంది వ్యవసాయక ఆర్థిక వేత్తలు వివరించారు. వ్యవసాయ అభివృద్ధి ఫలితాలు ఎగువ నుండి దిగువకు అందరికీ లబ్దిని చేకూర్చుతుంది. సమానత్వము ప్రమేయం ఆధారణ ట్రికిల్ డవున్ సిద్ధాంతం వివరించబడినది. దీని ప్రకారం వ్యవసాయ రంగం అభివృద్ధి ప్రారంభంలో పురాతన ఉత్పత్తి పద్ధతులను చిన్న - సన్నకారు రైతులు, కొద్దిపాటి నూతన పరిజ్ఞానాన్ని పెద్దరైతులు వినియోగిస్తారు. ఈ రంగాభివృద్ధి క్రమంగా జరిగే కొలదీ చిన్న - సన్నకారు రైతులు కూడా క్రమంగా నూతన సాంకేతిక పద్ధతుల వినియోగం పెంచుతారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గమనించినట్లయితే 1980వ దశకంలో వ్యవసాయక అవసరాలకు ట్రాక్టర్లను కేవలం పెద్ద రైతులు మాత్రమే వినియోగించేవారు. చిన్న రైతులు నాగలి వంటి పురాతన విధానాలను ఉపయోగించేవారు. అయితే ఇప్పుడు దాదాపు అందరు రైతులు ట్రాక్టరు వినియోగాన్ని పెంచారు. అదేవిధంగా గతంలో కొద్దిమంది రైతులు మాత్రమే పవర్ స్ప్రేయర్లను వినియోగించేవారు. అయితే ఇప్పుడు అందరూ వీటిని వినియోగించుచున్నారు.

అయితే, కొన్ని ప్రాంతాలలో వ్యవసాయరంగంలో పెట్టుబడిదారీ ధోరణులు కూడా దీని వల్ల పెరుగుతాయి. అధిక శక్తివంతమైన ట్రాక్టర్లు, ఇతర ఆధునిక పనిముట్ల దిగుమతి చేసికొనుట, సబ్సిడీలు ఇచ్చుట, భూస్వాములకు తక్కువ వడ్డీకి రుసుమును అందించుట, తదితర రూపాలలో పెద్దరైతులు లాభం పొందే విధంగా ప్రభుత్వాలు వ్యవహరించుట వలన వ్యవసాయరంగంలో ట్రికిల్ డవున్ ప్రభావం కొన్ని సందర్భాలలో కన్పిచడంలేదు భూస్వాముల వద్దనే కన్పడలేదు.

***